క్లుప్తంగా

సామూహిక సీమంతాలు



పోషణమాసంలో ఐసీడీఎస్ అధికారులు

జోగిపేట (అందోల్): కిశోర బాలికల్లో రక్తహీనత నిర్మూలనకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి లలితాకుమారి అన్నారు. స్థానిక ఐసీడీస్ పరిధిలోని ప్రాజెక్టు స్థాయిలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ ప్రియాంక, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శ్రీదేవి

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల పట్టణ పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ మేరకు బయో సైన్స్ ఉపాధ్యాయురాలు వాకిట శ్రీదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాష్ట్ర స్థాయిలో లభించిన రివార్డులను శుక్రవారం పాఠశాలలో హాండ్స్ ఆన్ సైన్స్ కార్యక్రమానికి వినియోగించారు. అనంతరం సైన్స్ అకాడమీ ప్రతినిధులు స్రవంతి, రేవతి, ఎండీ అమీర్ అలీ, సయ్యద్ షాదాబ్ అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి అండగా..

జహీరాబాద్: కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు పీఆర్‌టీయూ తరఫున రూ.లక్ష చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాణయ్య, కార్యదర్శి ప్రభు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని మోడల్ మీట్ మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ పుష్ప అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలోని మీట్ మార్కెట్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ మీట్ మార్కెట్ నిర్మాణానికి సుమారు రూ.2కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు వివరించారు. మోడల్ మీట్ మార్కెట్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

గడ్డపోతారంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



మోడల్ మీట్ మార్కెట్ నిర్మాణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

జిన్నారం (పటాన్‌చెరు): గడ్డపోతారంలో సర్దార్ పటేల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏడు రోజులపాటు కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధి బాబు, రాజేశ్వర్, అధికారులు, నరసింహారాజు, మధుసూదన్ రెడ్డి, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని బాన్సువాడలో పత్తి విక్రయించేందుకు కపాస్ కిసాన్ ఆప్‌పై ఏడీఓ నూతన్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ నెల 22 వరకు అప్‌డేట్ చేసుకోవాలని, ఫోన్ నెంబర్లు మార్చిన రైతులు మార్చుకోవాలని ఏఈఓలు భార్గవ్, హన్మండ్లు సూచించారు. పత్తి అమ్మే ముందు రైతు స్లాట్ బుక్ చేసుకొని సంబంధిత జిన్నింగ్ మిల్లుకు నిర్దేశించిన తేదిన పత్తి తరలించాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు అంజిరెడ్డి, మైపాల్‌రెడ్డి, గోవింద్‌రావు, పండరిరెడ్డి, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

సంగారెడ్డి ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒకేషనల్, పారామెడికల్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల నర్సింగ్ సూపరింటెండెంట్‌లు వసంత, లలితలు హాజరయ్యారు. అంబేడ్కర్ కళాశాల చైర్మన్ దారాసింగ్ భార్గవి, ప్రిన్సిపాల్ సుమ, మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ బాంధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాథాలజిస్ట్ గోవింద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు!

- ఉపాధి పెండింగ్ బిల్లులు రూ.40.67 కోట్లు
- పనులు చేసి నెలలు కావొస్తున్నా అందని బిల్లులు
- అధికారులు మారడంతో చెల్లింపుల్లో ఆలస్యం
- గుత్తేదారులకు తప్పని ఇబ్బందులు



ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సీసీ రహదారి

సంగారెడ్డి జోన్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రతి ఏడాది పనులు పూర్తిచేసిన తర్వాత బిల్లుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే పనులు పూర్తిచేసి నెలలు కావొస్తున్న వాటికి సంబంధించిన బిల్లులు మాత్రం నేటికీ విడుదల కాలేదు. దీంతో పనులు చేయించిన గుత్తేదారులకు ఆర్థికపరమైన ఇబ్బందులు తప్పడం లేదు.

పెండింగ్‌లో రూ.40.67 కోట్ల మేర బిల్లులు

జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రహదారులు, మురుగు కాల్వలు, పాఠశాల భవనాలకు ప్రహరీలతో పాటు నిర్దేశించిన వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. సుమారు జిల్లాలో మార్చి 31 వరకు 644 రకాల పనులు చేపట్టగా.. వాటికి సంబంధించిన రూ. 40.67బిల్లులు నేటికీ పెండింగ్‌లో ఉన్నాయి. అందులో పనులు చేసిన కూలీలకు చెల్లింపులు జరిగినప్పటికీ మెటీరియల్ నిధులు మాత్రం విడుదల కాలేదు. సుమారు 8 నెలలు గడుస్తున్నప్పటికీ బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతుంది. ప్రతి ఏడాదిలో అభివృద్ధి పనులు చేసినప్పటికీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులు మాత్రం ఆలస్యంగా వస్తున్నాయని పనులు చేయించిన గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదేవిధంగా కూలీలకు సైతం కూలి అందడం లేదని వాపోతున్నారు.

త్వరలో బిల్లులు విడుదల

పెండింగ్‌లో ఉన్న మెటీరియల్ బిల్లులు రూ. 40.67 కోట్ల బిల్లులు త్వరలో విడుదల అయ్యే అవకాశం ఉందని సమాచారం. ఇందులో భాగంగానే 20 రోజుల్లో వ్యవధిలో బిల్లులు వచ్చే అవకాశం ఉందని ఉపాధి హామీ శాఖ అధికారులు చెబుతున్నారు చెబుతున్నారు.

ఉద్యోగులు మారడంతోనే..

జిల్లాలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులు సంబంధించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు చేస్తుంటారు. పనులు పూర్తయిన తర్వాత వాటి నాణ్యతను పరిశీలించి, కొలతలు వేసి బిల్లులు చేస్తుంటారు. అయితే బిల్లులు చేసే సమయంలో అధికారులు బదిలీలు, మార్పులు చోటు చేసుకోవడంతో డిజిటల్ సిగ్నేచర్ కోసం ఆలస్యం కావడంతోనే బిల్లుల విడుదలలో జాప్యం జరుగుతుందని సమాచారం. అయితే రాష్ట్రంలో సుమారు అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు అయినట్లు తెలుస్తోంది. కానీ సంగారెడ్డి జిల్లాలో మాత్రం విడుదల కాలేకపోయాయి.

జర్నలిస్టులపై వేధింపులు మానుకోవాలి

నిరసన చేపట్టిన జర్నలిస్టు సంఘాల నాయకులు



జోగిపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

వట్‌పల్లి(అందోల్): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు సాక్షి సంస్థపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతూ.. మీడియా స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని జర్నలిస్టు సంఘాలు నాయకులు రాంబాబు, ప్రదీప్‌గౌడ్ అన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డికి నోటీసుల వేధింపులను ఖండిస్తూ శుక్రవారం జోగిపేటలో జర్నలిస్టులు, సీపీఐ, మాల మహనాడు నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ మధుకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాజుల పవన్, శ్రీను, అశోక్, శ్రీశైలం, ఫాయక్, సంతోష్, రాజు, రాజేష్, కుమార్, ఉమాశంకర్, సందీప్, రాజ, నర్సింలు, సుమన్, అనిల్‌చారి, నాగేష్, గోవర్దన్, అందోలు డివిజన్ సీపీఐ నాయకులు విద్యాసాగర్, జిల్లా మాలమహనాడు అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసన

రాయికోడ్ (అందోల్): మండలంలో మీడియాపై కక్షసాధింపు చర్యలపై జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలు ధరించి తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఆశాజ్యోతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు రమేష్, విట్టల్, సాయిరాం, పండరి, ప్రశాంత్, ఆనంద్, శ్రీనివాస్, ఉన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్ టౌన్: సాక్షి పత్రికపై వేధింపులను నిరసిస్తూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు సిద్దన్న పాటిల్, మినాజ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ శాస్త్రి, రాచన్న, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: స్థానిక డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం చెక్కులు అందజేశారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్, రామచంద్రపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్‌చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని 105 మంది లబ్ధిదారులకురూ.కోటి 5 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, బండి శంకర్, వెంకటేష్, షేక్ హుస్సేన్, రంశెట్టి, శివారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు డిజిటల్ లర్నింగ్‌పై శిక్షణ



శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు

జహీరాబాద్ టౌన్: ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు డిజిటల్ లర్నింగ్‌పై శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో నిర్వహించిన శిక్షణలో ఇంగ్లీష్ సబ్జెక్టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీలు పట్లూరి జ్యోతి, బండి శ్రీనివాస్, షఫీమోద్దీన్‌లు ఏఐ డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం, కోడింగ్ విధానం నేర్చుకునేందుకు టీచర్లకు డిజిటల్ శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈఓ మాణయ్య చెప్పారు. శిక్షణ తరగతుల్లో వరాలు, ఇర్షాద్, మొగులయ్య, నిజామోద్దీన్, మోహన్‌రెడ్డి, దల్‌సింగ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఇంగ్లిష్ టీచర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న బీసీ నాయకులు

సంగారెడ్డి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గోరుగంటి రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, బీసీ జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్, జగదీశ్, గోకుల్ కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ బంద్ విజయవంతం చేయాలి

జహీరాబాద్ టౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం శనివారం నిర్వహించతలపెట్టిన తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు.

సంపూర్ణ మద్దతు..

మునిపల్లి(అందోల్): 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్ష పార్టీలు నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాయికుమార్ శుక్రవారం కోరారు.

గిరాఖీ ఎలా ఉంది?

చిరు వ్యాపారులతో జగ్గారెడ్డి



చిరు వ్యాపారితో ముచ్చటిస్తున్న జగ్గారెడ్డి

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: దీపావళి పండగ సందర్భంగా పట్టణంలోని ఐబీ చౌరస్తాలోని రోడ్డు పక్కన చిరు వ్యాపారులతో శుక్రవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముచ్చటించారు. ప్రమిదలు, బొమ్మలు, పూలు, దీపావళి పూజ సామగ్రి విక్రయిస్తున్న వ్యాపారులతో మాట కలిపారు. గిరాఖీ ఎలా ఉందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రకాల బొమ్మలు కొనుగోలు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

జోగిపేట (అందోల్): స్థానిక మున్సిపాలిటీ పరిధిలో దీపావళి పండగను పురస్కరించుకొని పట్టణంలో టపాకాయలు విక్రయించే దుకాణాలకు డ్రా పద్ధతిలో అనుమతి ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, ఆర్ఐ నారాయణ, ప్రతిమ, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వట్‌పల్లి(అందోల్): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ లవకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతులబోగుడా మోడల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డీనా, ఎస్ఐ-2 శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

జిన్నారం (పటాన్‌చెరు): పట్టణ పరిధిలోని ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టీఆర్‌ఆర్ ఆధ్వర్యంలో వైద్య బృందం సిబ్బంది విద్యార్థులకు పీడియాట్రిక్, ఆప్తల్మాలజీ, సాధారణ వైద్య పరీక్షలు చేశారు. హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగిలి మాల, వైద్య బృందం స్వరూప్ కుమార్, నితిన్ రావు, సిద్దిక్, విగ్నేష్, చందు, లహరి యాదవ్, దీపక్ పాటిల్, సునీత, అరుణ, స్వప్న పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

సంగారెడ్డి ఎడ్యుకేషన్: పౌష్టికాహారంతో ఆరోగ్యమని తారా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఆహార దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జగదీశ్వర్, సదయ కుమార్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు.

హత్నూర (సంగారెడ్డి): మండలంలోని మాధురలో యక్షి స్వచ్ఛంద సంస్థ సతీష్ షోదక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార సర్వభూమత్వ వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహించినట్లు సమస్త ప్రతినిధులు నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రావణి, నవీన్, నాగార్జున పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రోగ్రాం మేనేజర్

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం జీవీకే అత్యవసర నిర్వహణ పరిశోధన సంస్థ వారి 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్‌జాన్ షాహిద్ మాట్లాడుతూ సీపీఆర్‌తో అనేకమందికి అత్యవసర ప్రాణ రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు. ఎవరైనా శ్వాస తీసుకునేందుకు ఇబ్బందైనప్పుడు మెదడు ఇతర ముఖ్య అవయవాలకు రక్తాన్ని ఆక్సిజన్ సరఫరాకు సహాయపడుతుందని చెప్పారు. కాలానుగుణంగా వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కిరణ్ కుమార్, హుస్సేన్, ఈఎంటీలు విజయ్, సాయి, శ్రీను, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

సంగారెడ్డి: జిల్లా ఆస్పత్రిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రాంగణంలో శుక్రవారం జీవీకే ఈఎంఆర్ఐ 108 గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్, సంగారెడ్డి జిల్లా డిస్టిక్ మేనేజర్ షేక్ శాలి హుస్సేన్, ఈఎంటీ చిరంజీవి శంకర్, పైలట్‌లు దయానంద్, జగదీష్ అనిల్, నర్సింగ్ విద్యార్థులు ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నారాయణఖేడ్: విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదిని చంపుతానని కోర్టు ఆవరణలో బెదిరించడంపై శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజిరెడ్డి మాట్లాడుతూ ఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్న చంద్రశేఖర్ రావును కోర్టు ఆవరణలో ప్రత్యర్థికి సంబంధించిన వ్యక్తి చంపుతామని బెదిరించడంపై జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించారన్నారు. న్యాయవాదిని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి నర్సింహారావు, న్యాయవాదులు మారుతిరెడ్డి, లక్ష్మణ్‌రావు, సాయిలు, సుధాకర్, జీవన్, రాజు, సుధాకర్, చంద్రశేఖర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

కంది(సంగారెడ్డి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బూడిద నవాజ్ డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

ఎమ్మార్పీస్ నాయకుల ధర్నా

జహీరాబాద్ టౌన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ దశరథ్‌కు వినతి పత్రం అందజేశారు.

డీఎంకు ఘన వీడ్కోలు



డీఎంపై పూలు చల్లుతున్న సిబ్బంది

నారాయణఖేడ్: స్థానిక ఆర్టీసీ డీఎం మల్లేశయ్య వరంగల్ కార్గో సేవల ఏటీఎంగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన స్థానంలో వీవీఎస్ సుబ్రహ్మణ్యం బదిలీపై వచ్చారు. దీంతో శుక్రవారం మల్లేశయ్య బదిలీని పురస్కరించుకుని వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. 161బీ జాతీయరహదారి నుంచి డిపోలోని సభావేదిక వరకు పాత, కొత్త డీఎంలపై ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పూల చల్లుతూ వేదిక వరకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, సహాయ మేనేజరు నర్సింహులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు నందూలాల్, వట్‌పల్లి ఆశ్రమ పీఠాధిపతి ముకుందరావుఅప్పా, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రేపు గంధాల వార్షికోత్సవం

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలోని చిష్తియా నగర్‌లోని ఆస్థాన-ఏ-చిష్తియాలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు గంధాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సందల్ ముబారక్, ఖవ్వాలి, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు.

◆ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడిగా శివరాజ్

జహీరాబాద్ టౌన్: వీరశైవ లింగాయత్ సమాజ్ జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఆగూర్ శివరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంతో పాటు మండలాల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మొగుడంపల్లి మండల అధ్యక్షుడిగా మామిడ్గి రాంశెట్టి, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, ఝరాసంగం మండల అధ్యక్షుడిగా పట్లోళ రవి పాటిల్, ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్, కోహీర్ అధ్యక్షుడిగా బిల్లాపాటి విజయ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ఇప్పెపల్లి నర్సింలు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్ షెట్కార్, సుభాష్, అరుణ కొలాస్ పాల్గొన్నారు.

◆ నియామకం

జోగిపేట (అందోల్): నియోజకవర్గంలోని పార్వతీశ్వరాలయంలో వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షుడిగా పట్లోళ్ల అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, కార్యదర్శి రాజేశ్వర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, జోగిపేట వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు రవిప్రకాష్, కోశాధికారి రమేష్, జిల్లా నాయకులు సత్యవ్రత్, అంబిలిగే రమేష్, వీరశైవ లింగాయత్ నాయకులు పాల్గొన్నారు.

◆ మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం

పటాన్‌చెరు టౌన్: చిట్కుల్‌లో తాగునీటిని పరిశ్రమలకు అమ్ముకుంటున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లో నీటి సరఫరా నిలిచిపోయిందని వచ్చిన ఫిర్యాదు మేరకు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మీ, ఏఈ కవిత బృందం పర్యటించారు. ఈ మేరకు వడ్డేర కాలనీలో సంప్, ట్యాంక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మిషన్ భగీరథ తాగునీరు నిలిచి నెల రోజులు అవుతుందని మాజీ ఉప సర్పంచ్ విష్ణు వివరించారు. అనంతరం అధికారుల అలసత్వంపై నిలదీశారు.

◆ హుగ్గెల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

జహీరాబాద్ టౌన్: మండలంలోని హుగ్గెల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్- 2 ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ అస్లాం ఫారూఖి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రీతి, అధ్యాపకులు లచ్చయ్య, సురేందర్, రాములు, మసారత్ జోహ, ఇషరత్ పాల్గొన్నారు.

◆ నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

పటాన్‌చెరు టౌన్: ఐనోల్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు ఉన్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐనోల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పటేల్ గూడా సబ్ స్టేషన్ పరిధిలో, బెల్ ఫీడర్ 11 కేవీ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

◆ మర్యాదగా వ్యవహరించాలి

జోగిపేట (అందోల్): పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపై మర్యాదగా వ్యవహరించాలని జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరసింహులు, లింగమయ్య, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ పాండు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

◆ నేటి నుంచి రెండో విడత పాఠ్య పుస్తకాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): నేటి నుంచి రెండో విడత ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. మండలంలో 45 ప్రాథమిక, 14 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ ఉందన్నారు. ఆయా పాఠశాలలకు జూన్‌లో మొదటి విడత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారన్నారు. శుక్రవారం రెండో విడతగా 15వేలు పార్టు-2 పుస్తకాలు ఎమ్మార్సీకి వచ్చాయన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు 10వ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఎమ్మార్సీకి వచ్చి పుస్తకాలను తీసుకెళ్లాలని ఎంఈఓ సూచించారు.

◆ యూడైస్ ఫాంలో తప్పులు ఉండొద్దు

కంగ్టి(నారాయణఖేడ్): పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పూర్తి వివరాలతో యూడైస్ ఫాంలో తప్పులు లేకుండా సకాలంలో పూరించాలని ఎంఈఓ ఎండీ రఫీయోద్దీన్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టంతో సమయపాలన అమలు కావడం సంతోషకరమన్నారు. అనంతరం ఆధార్ అప్‌డేట్, యూడైస్, ఎఫ్‌ఆర్‌ఎస్ ఆన్‌లైన్‌లో చేయడంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు శైలజా కులకర్ణి, కిఫాయత్‌అలీ పాల్గొన్నారు.

◆ రోడ్డును బాగు చేయాలని డిమాండ్

సంగారెడ్డి: తమ గ్రామానికి వెళ్లే రోడ్డును బాగు చేయాలని శుక్రవారం గిరిజనులు డిమాండ్ చేశారు. చౌటకూర్ నుంచి పోసానిపల్లి మీదుగా బొమ్మరెడ్డిగూడెం లక్ష్మీసాగర్, హన్యా నాయక్, కొండారెడ్డి పల్లి, పోతి రెడ్డి పల్లి, సంగ్య నాయక్ తండా, విట్టల్ నాయక్ తండా, లాల్సింగ్ నాయక్ తండా మీదుగా ముదిమాణిక్యం పుల్కల్ వెళ్లే బీటీ రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా మారిందన్నారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, మోహన్, సంగ్య, మొత్యా, సంతోష్, సురేష్, శివ ఉన్నారు.

◆ గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై వర్క్ షాప్

పటాన్‌చెరు: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు యువ స్కాలర్ల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ మేరకు ఐఎస్‌ఎస్ సహకారంతో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాపును హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి.నరసింహారెడ్డి ప్రారంభించగా.. ఐఎస్‌ఎస్ అధ్యక్షురాలు, జేఎన్‌యూలోని మాజీ సోషియాలజీ ప్రొఫెసర్ చౌదరి వివరించారు.